వండర్ కిడ్

# హాబీగా నేర్పిస్తే.. అదరగొడుతున్నాడు..


తాను సాధించిన రికార్డులతో డానియల్ ఫ్రాన్సిస్

కంటోన్మెంట్: అమ్మ చేతి గోరుముద్దలు తింటూ ఒడిలో ఆడుకునే పిల్లాడు జీకేలో రికార్డుల మోతమోగిస్తున్నాడు. నాన్న చెప్పే పిట్ట కథలు వింటూ నిద్రపోయే చిన్నారి 'వండర్ కిడ్' అనిపించుకుంటున్నాడు. పేరు డానియల్ ఫ్రాన్సిస్.. వయసు ఐదేళ్లు. అంతేనేం.. ప్రపంచ దేశాల పేర్లు, రాజధానులు, ఆయా దేశాల వాడే కరెన్సీ పేర్లన్నీ గడగడా చెప్పేస్తున్నాడు. మన దేశంలోని రాష్ట్రాలు- రాజధానులు, స్వాతంత్ర సమర యోధులు, వారి బిరుదులు అన్నింటినీ అడిగిందే తడవుగా.. తడుము కోకుండా సమాధానమిస్తున్నాడు. గోదావరిఖని చెందిన ఎం. కరుణ, అనిత దంపతులు ప్రస్తుతం బోయిన్‌పల్లిలో నివాసముంటున్నారు. వీరి కొడుకే డానియల్. ఇతడు ప్రస్తుతం పికెట్ కేంద్రీయ విద్యాలయలో ఒకటో తరగతి చదువుతున్నాడు. చిన్నప్పుడు పిల్లాడికి సరదాగా నేర్పించిన విషయాలు మరిచిపోకుండా చెబుతుండడం గమనించి.. జీకే నేర్పించారు. మూడేళ్ల వయసు నుంచే చిన్నారి మూడేళ్ల నుంచే అద్భుతమైన మెమొరీతో అదరగొడుతున్నాడు.


తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అందుకుంటూ తల్లిదండ్రులతో..

## ఎన్నో రికార్డులు సొంతం..

చిన్న వయసులోనే అద్భుత మెమొరీతో ఆశ్చర్య పరుస్తున్న డానియల్ ఫ్రాన్సిస్ జ్ఞాపకశక్తిలో రికార్డులను సైతం సొంతం చేసుకున్నాడు. బైబిల్‌లోని 66 పుస్తకాల పేర్లను 37 సెకన్లలోనే చెప్పి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందాడు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూనివర్సల్ రికార్డ్ ఫోరమ్ సర్టిఫికెట్, భారత్ వరల్డ్ రికార్డ్ (సర్టిఫికెట్ ఆఫ్ వండర్ కిడ్), గోల్డెన్ స్టార్, ఆర్‌హెచ్ ఆర్ ఇండియన్ రికార్డ్స్, వరల్డ్ అమేజింగ్ రికార్డ్స్, సూపర్ కిడ్స్ రికార్డ్స్ సైతం అందుకున్నాడు.

## సరదాగా మొదలెట్టి..

చిన్నారి డానియల్ మాటలు నేర్చుకుంటున్న క్రమంలో తల్లిదండ్రులు కొన్ని జనరల్ అవేర్‌నెస్ అంశాలపై చర్చించుకుంటూ ఉంటే బుడతడు ఇట్టే పట్టేసేవాడు. మరునాడు మాటల సందర్భంలో చిన్నారి తాము మాట్లాడుకున్న అంశంలోని జాతీయ నాయకుల పేర్లు వల్లెవేశాడు. దీంతో బుడతడి జ్ఞాపక శక్తిని పరీక్షిద్దామని తల్లి అనిత మూడు నాలుగు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు, వాటి సమాధానాలు చెప్పింది. వాటిని మరునాడు అడగ్గా చిన్నారి కచ్చిత సమాధానం చెప్పాడు. దీంతో రాష్ట్రాలు- రాజధానుల పేర్లు రోజుకు కొన్నింటిని చెప్పగా వారంలోనే తిరిగి అప్పజెప్పాడు. అలా ప్రపంచ దేశాలు, రాజధానులు, కరెన్సీ.. ఇలా ఒక్కో టాపిక్‌ను నేర్పించారు. అంతేకాదు.. బైబిల్‌లోని 60 పుస్తకాల పేర్లు సైతం చెప్పేయడం నేర్చుకున్నాడు.

## తర్ఫీదునిస్తే బాలమేధావులే!

చిన్నారుల్లో గ్రాహక శక్తి ఎక్కువగా ఉంటుందని, వారికి తగిన రీతిలో నేర్పిస్తే ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుపెట్టు కుంటారంటున్నారు డానియల్ తల్లి అనిత. తమ పక్కింట్లో ఉండే రెండేళ్ల బాలుడు సైతం ఇలాగే నేర్పిస్తూ దేశంలోని రాష్ట్రాల పేర్లు చెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు. పిల్లల మెమొరీ టెక్నిక్స్, ఐక్యూ లెవల్స్ పెంచేందుకు దోహదపడే పద్ధతులపై (improveyourkidsbrain.com) వెబ్‌సైట్ సైతం రూపొందించి అవగాహన కల్పిస్తున్నామన్నారు.


CERTIFICATE
MEMORY STAR
Certificate
FASTEST TIME TO ANSWERED MAXIMUM NUMBER OF ITEMS
Certificate
SUPER GENIUS DANIEL
ASSIST WORLD RECORDS
CERTIFICATE
MAKINA DANIEL FRANCIS
SUPER KIDS RECORDS
WORLD AMAZING RECORDS
WORLD RECORDS INDIA
CERTIFICATE
FASTEST TIME TO ANSWERED
MAXIMUM NUMBER OF ITEMS
UNIVERSAL RECORDS FORUM
CERTIFICATE
UNIVERSAL KID
CERTIFICATE
BHARAT WORLD RECORD
CERTIFICATE
WONDER KID
MAKINA DANIEL FRANCIS (Born on 18th Aug, 2011) S/o Makina Karun Kumar from Hyderabad, Telangana state, India has recited 163 capitals in 3 min, 66 bible telugu books names in 37 sec, 66 bible english books names in 40 sec, 29 Indian states capitals in 25 sec, 73 countries capitals in one min, 50 G.K., in 2 min 12 sec, over all he answered 447 questions within minutes at the youngest age. This achievement is entered into Bharat world record.
TELUGU BOOK OF RECORDS